నవభూమి
హైదరాబాద్
23 సెప్టెంబర్,2024 సోమవారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in




# తెలంగాణలో బీసీ ఉద్యమ చైతన్యం

## ❑ తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి,

**హైదరాబాద్, సెప్టెంబర్ 22, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో బీసీ చైతన్యం మొదలైందని బీసీలంతా సంఘటితమవుతున్నారని తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు బీసీలు ఐకమత్యంతో కదిలితే మన వాటా మనం సాధించుకోగలుగుతామని ఆయన తెలిపారు. విశ్వకర్మ జయంతి యజ్ఞోత్సవం సందర్భంగా ఆదివారంనాడు ఉప్పల్ భగాయత్ లోని విశ్వకర్మ ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో జరిగిన విశ్వకర్మల భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్, బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర బిజెపి రాష్ట్ర నాయకుడు ఆచారి విశ్వకర్మ, ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ చైర్మన్ లాల్కోట వెంకటాచార్యులు,

పాల్గొన్న బహిరంగ సభలో మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం విశ్వకర్మల కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని చెప్పారు. గత ప్రభుత్వం విశ్వకర్మల కోసం బీసీల కోసం అనేక పథకాలను పెట్టిందని ఆయన వివరించారు. బీసీ వర్గాల నుంచి వచ్చిన తనను తొలి స్పీకర్ గా చేసి తెలంగాణ చరిత్రలో చెరిగిపోని స్థానాన్ని కల్పించారని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో బీసీలు తమ వాటా తాము సాధించుకునే దాకా ఉద్యమించక తప్పదు అన్నారు. 42 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ విశ్వకర్మ జయంతి ఉత్సవాల యజ్ఞాలు వేలాది మందిని కదిలించే మహా కలయిక కేంద్రాలుగా మారాయి అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వకర్మలు అత్యధిక స్థానాలను గెలుపొంది విశ్వకర్మ అస్తిత్వాన్ని ప్రతిష్టించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర, విశ్వకర్మ ఆత్మగౌరవ భావన ట్రస్ట్ చైర్మన్ లాల్కోట వెంకటాచారి, సెక్రటరీ సుందర్, ఉపాధ్యక్షులు మదన్మోహన్ గణేశా చారి కృష్ణమాచారి రవీంద్ర కృష్ణమాచారి,

పద్మశ్రీ అవార్డు గ్రహీత వేలు ఆనందాచారి, అన్నదానకర్త చొప్పదండి లక్ష్మీనారాయణ, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేంద్ర, హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. వేలాదిమంది విశ్వకర్మలు విశ్వకర్మయజ్ఞంలో పాలుపంచుకున్నారు

# అత్యుత్సాహం వద్దు

## ■ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హొటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. జాగ్రత్తగా మెలగాలని వారికి సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ప్రతి ఎమ్మెల్యే సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయించాలని పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. బీసీ జనగణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. త్వరలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్డు ఆధారంగానే ఆ ఫ్యామిలీకి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టే విధంగా సన్నద్ధంగా ఉండాలని పార్టీ ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సీఎల్పీ సమావేశంలో పీసీసీ కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ప్రకాశ్ గౌడ్ తదితరులు సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. సీఎంగా, పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కొనసాగుతు వస్తున్నారు. అలాంటి వేళ.. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. ఆ క్రమంలో బీసీ వర్గానికి చెందిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. దాంతో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఇటీవల బాధ్యతలు చేపట్టారు. అయితే కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం అనంతరం సీఎల్పీ సమావేశం జరగడం చాలా కాలంగా ఓ అనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. ఇక 2021లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కాంగ్రెస్ పార్టీని ఆయన ప్రజల్లోకి తీసుకు వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను సైతం ఆయన తన వాగ్దాటితో వివిధ సభల్లో ఎండగట్టారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి.. బీఆర్ఎస్‌ను ప్రతిపక్షానికి పరిమితం చేసిన విషయం విధితమే.



# కూకట్‌పల్లిలో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్-** భాగ్యనగరం హైదరాబాద్‌లో ఇవాళ (ఆదివారం) మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. కూకట్‌పల్లి, అమీన్‌పూర్‌లలో మొత్తం 3 చోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయితే తమకు కనీసం నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లోని విలువైన వస్తువులను కూడా బయటకు తీసుకెళ్లనివ్వకుండా కూల్చివేస్తున్నారంటూ పేదలు రోదిస్తున్నారు. కూల్చివేతల వద్ద కన్నీరు మున్నీరవుతున్నారు. నల్ల చెరువు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిని హైడ్రా అధికారులు కూల్చివేయగా.. తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేస్తున్నారంటూ బాధితులు చెబుతున్నారు. కనీసం సామాన్లు కూడా తీసుకొనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షలు పెట్టి ఫుడ్ క్యాటరింగ్ స్టాల్‌ను కట్టుకున్నానంటూ ఓ బాధితుడు విలపించాడు. కూకట్‌పల్లి శాంతి నగర్‌లో బాధితుల రోదనలు మిన్నంటాయి. కాగా ఈ ప్రాంతంలో 20కి పైగా కమర్షియల్ షటర్లు నేలమట్టమయ్యాయి.

**పేదలపై కర్కశమంటూ విమర్శలు**

పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఏడవడం కనిపించింది. విలువైన సామాన్లు కూడా బయటకి తీసుకోకుండా.. ఏ మాత్రం సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు

**అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో కూల్చివేతలు**

ఇంకా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కూల్చివేతలపై హైడ్రా అధికారులు కీలక వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసినట్లు వెల్లడించారు. కూకట్‌పల్లి నల్ల చెరువులో క్యాటరింగ్ వ్యాపారాల షెడ్లను కూల్చివేసినట్లు తెలిపారు. నల్ల చెరువు వద్ద నాలుగు ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో కూల్చివేసినట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం బిల్డర్ నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశామని అన్నారు. కిష్టారెడ్డిపేటలో ఒక ఎకరా, పటేల్ గూడాలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈరోజు కూల్చివేతల ద్వారా 8 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని హైడ్రా అధికారులు ప్రకటించారు. పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన సామాన్లు కూడా బయటకు తీసుకోకుండా.. ఏ మాత్రం సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

## సుబ్రహ్మణ్యస్వామి 18వ శబరిమల మహా పాదయాత్రలో ఎంపి ఈటెల రాజేందర్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 ,(నవభూమి ప్రతినిధి)** శ్రీ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠం నిర్వాహకుడు సుబ్రహ్మణ్యస్వామి 18వ శబరిమల మహా పాదయాత్ర సందర్భంగా 22వ తేదీ ఆదివారం సూరారం కాలనీ, దయానంద్ నగర్, జై సంతోషి నగర్ శివాలయం వద్ద అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించారు

## హల్లో..ఎమ్మెల్యే! పైపులైను రోడ్డులో మురికి నీరు వైపు చూడండి



**నవభూమి/కుత్బుల్లాపూర్** పైప్ లైన్ రోడ్ లో, జీడిమెట్ల కొన్ని రోజులుగా డ్రైనేజ్ మాన్ హోల్ డ్యామేజ్ అయి రోడ్డు మీద 300 మీటర్లు మురికినీరు పారుతుంటే పట్టించుకోని కుత్బుల్లాపూర్ మున్సిపల్ అధికారులు.. హలో ఎమ్మె ల్యే వివేక్ చూశారా.అనీ బినవజెపి నాయకులు అంటున్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు సమావేశం



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి–** ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు హుజూర్ నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనం లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమావేశం జరగగా ఈ కార్యక్రమములో భాగంగా ఈ రోజున జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి సూర్యాపేట జిల్లా ఓబీసీ మోర్చా కొత్త అధ్యక్షులుగా మేకల వెంకటేశ్వర్లు గడ్డిపల్లి ని సభా ముఖముగా తెలియచేయటం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్యులు జిల్లా అధ్యక్షులు బాగ్యారెడ్డి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి పోకల వెంకటేశ్వర్లు అక్కిరాజు యశ్వంతు అంబాల నరేష్ బాలా వెంకటేశ్వర్లు గరిడేపల్లి మండల అద్యక్షులు నర్సింగ్ అంజయ్య ఇంకా వివిధ మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షములో ఆదివారం రోజు హుజూర్నగర్ వర్తక సంఘం భవనంలో అందరి సమక్షములో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యా రెడ్డి సూర్యాపేట జిల్లా ఓబీసీ మోర్చా కొత్త అధ్యక్షులుగా మేకల వెంకటేశ్వర్లు గడ్డిపల్లి ని అనౌన్స్ చేయడము జరిగింది

## నేడు అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి ధర్నా

**చొప్పదండి, సెప్టెంబర్ 22 (నవభూమి):** డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నట్లు చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారనీ అన్నారు. పూర్తి అయిన ఇండ్లు కేటాయించకుండా ఇబ్బంది పెట్టారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా పేదల పాలిట శాపంగా తయారైందని విమర్శించారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

■ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్, మీనాక్షి ఎస్టేట్స్ లో 22 సెప్టెంబర్ 2024 న లిఝాన్సీ రాణి మాజీ బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, ఆధ్వర్యంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. భాజపా కార్యకలాపాల్లో పాల్గొనేందుకు తమ ఆసక్తి చూపడం సైరైంధన్నారుముఖ్య అతిథులు:ఈటల రాజేందర్ , మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎంపీ ఎస్. మల్లారెడ్డి , మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ కన్వీనర్ శ్రీ గిరి వర్ధన్ రెడ్డి , మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి మోగా జయశ్రీ , బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితారా చంద్ర రెడ్డి , కార్పొరేటర్, 132 డివిజన్ భరత్ సింహా రెడ్డి , మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శిశివాజీ రాజు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ ముదునూరి నాగమణి , బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్నల్లా జై శంకర్ గౌడ్ , అధికార ప్రతినిధి, మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా భాజపా కమిటీపులి బాలరాం , జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడురంగం సతీష్ , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు మాట్లాడిన అంశాలు: భాజపా సభ్యత్వం ద్వారా లభించే ప్రయోజనాలను వివరిస్తూ, సభ్యత్వం ద్వారా ప్రజలు దేశ అభివృద్ధిలో భాగస్వాములవుతారని ప్రోత్సహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతిని వివరించారు. దేశ ప్రయోజనాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాజపాలో చేరి, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజల్లో పెద్ద ఎత్తున ఆసక్తిని కలిగించింది, ఈ కార్యక్రమం ద్వారా దేశ సేవలో ప్రజలు తమ పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉత్సాహంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి ఇతర సభ్యులకు మా కృతజ్ఞతలు.

# వర్గీకరణ నెపంతో రిజర్వేషన్లు ఎత్తివేతకు కుట్ర

- ■ దళితులను చీల్చా డానికి అన్ని పార్టీల ఎత్తుగడలు
- ■ తప్పుడు లెక్కలతో సమాజాన్ని మోసం చేస్తున్న పార్టీలు
- ■ రాజకీయ కుట్రలను తిప్పి కొట్టడానికి మాలలంతా ఐక్యంగా ముందుకు సాగాలి
- ■ మంత్రివర్గ ఉప సంఘాన్ని విరమించుకోవాలి
- ■ రిటైర్ జడ్జితో కమిటీతో అధ్యయనం చేయాలి
- ■ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి , నాగరాజులు



**హైదరాబాద్-నవభూమి:** రిజర్వేషన్ల హెచ్చుతగ్గుల పేరు మీద ఐక్యంగా ఉన్న షెడ్యూల్ కులాలను వర్గీకరణ పేరుమీద అగ్రవర్ణ పార్టీలన్నీ కుట్రలు పందుతున్నాయని. తప్పుడు లెక్కలు తప్పుడు సమాచారంతో సమాజాన్ని మోసం చేస్తున్నాయని చెన్నారు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. ఆదివారం మాల ఉద్యోగుల ఆధ్వర్యంలో గన్ ఫౌండ్రి లోని పర్వానా హాల్లో టీం మాల ఉద్యోగుల సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజ్ తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నడుస్తున్న ఏబిసిడి వర్గీకరణ మరియు వ్యతిరేక ఉద్యమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా రాజకీయ పార్టీలు సాధ్యాసాధ్యాలు చూడకుండా దళితుల మధ్య చిచ్చు లేపి ఆద్యం పోస్తున్నాయని వివేక్ వెంకటస్వామి విమర్శించారు. సుప్రీంకోర్టులను ఏడుగురు జడ్జిల్లా ఆదేశానుసారం రిటైర్ జడ్జిగ్ కుల గనులతో పాటు అన్ని అంశాలతో కూడిన సర్వే నిర్వహించాలని . ఇప్పటికైనా మాల మాల అనుబంధ కులాలు ఒకతాటిపై వచ్చి 10 లక్షల మందితో ప్రజాగర్జన నిర్వహించాలని ఆయన చెప్పారు. ఇదే అంశమై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కరిగే మరియు రాహుల్ గాంధీ లకు మెమొరం సమర్పించడానికి ఢిల్లీకి వెళ్లాలని పిలుపునిచ్చారు . తప్పుడు లెక్కలతో ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు మాలలను మోసం చేయడానికి కుట్ర చేస్తున్నాయని వర్ధన్నపేట శాసనసభ్యులు మాజీ ఐపీఎస్ అధికారి నాగరాజు ఆరోపించారు. గతంలో కూడా ఇదే అంశాన్ని చాలాసార్లు చెప్పామని సమగ్ర సర్వే జరగకుండా పైపై లెక్కలతో ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడం సరి అయింది కాదని ఆయన ఆరోపించారు. ఇలాంటి తరుణంలో గ్రామ గ్రామాల్లోని మాలలు అందరూ సంఘటితంగా పోరాడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన చెప్పారు . తెలంగాణలో మాలల పరిస్థితి అధ్వానంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా తమ హక్కులను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . నవంబర్లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశానికి బాలరాజు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సీనియర్ నాయకులు సర్వయ్య , బాలకృష్ణ, శంకర్, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ , ఇతర నాయకులు కోర్టు తీర్పు దరిముల తీసుకోవాల్సిన చర్యలు ప్రతి చర్యల పైన సూచనలు సలహాలు చేశారు . కార్యక్రమానికి జిల్లాల వారీగా మాల ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# ఆలానాయక్ చిత్రపటానికి నివాళి అర్పించిన జర్నలిస్టులు

**కురవి సెప్టెంబర్ 22 నవభూమి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని రాజోలు గ్రామ చివారు బాలుతండాకు చెందిన సిసిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ మాలోతు ఆలా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ సహాదేవ్ బేతమల్ల, టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండలాల ప్రధాన కార్యదర్శిలు ప్రమోద్ నాయక్, మడ్డి వీరన్న గౌడ్, చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జర్రీపోతుల మహేష్ గౌడ్, రాజోలు గ్రామ మాజీ సర్పంచ్ రామారావు తదితరులు ఉన్నారు.



## ప్రముఖ వ్యాపారవేత్త, కూన వెంకటేష్ గౌడ్ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22( నవభూమి ప్రతినిధి)** గా,లజులరామారంలోని కెవిఎస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసేవకులు కూన వెంకటేష్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, అంజన్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మసూద్, చిన్నా చౌదరి, నల్ల ప్రసాద్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బోయినీ మహేష్, ఆసిఫ్, సంధ్య, ఇస్మాయిల్, సయ్యద్ సాజిద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22( నవభూమి ప్రతినిధి)** జిల్లాకార్యవర్గ సమావేశంలో నిర్ణయం, లిమేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం వి.ఐ.పి ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.

## డ్రైనేజీ లైన్ పరిష్కారం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22 (నవభూమి ప్రతినిధి)** సుభాష్,నగర్ డివి గడ్డిజన్ కార్పొ గౌడ్రేటర్ హేమలత సురేష్ రెడ్డి 74,75, 76 బ్లాక్ యుజిడి సమస్యల గురించి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వేయిచడం జరిగింది. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఆర్ జి కే వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్ వెంకట రెడ్డిఘఘ కుమారస్వామి జీస్సార్ టీం సభ్యులు బస్తీ వాసుల సమక్షంలో వేయటం జరిగింది



# ఈత ఒక సాధనం.. పాఠ్యాంశంగా చేర్చాలి

- పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌ను కలిసి, వినతిపత్రం అందజేసిన కోలా రవీందర్





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22:(నవభూమి ప్రతినిధి)** ఈత ఒక సాధనంగా పాఠ్యాంశంలో చేర్చాలని, చెరువులు, బావుల్లో,నీటిలో మరణాలను నియంత్రించాలని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోకా రవిందర్ ముదిరాజ్,మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్‌కి వినతిపత్రం అందజేశారు.. కుత్బుల్లాపూర్ పర్యటనలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెలను రవిందర్ ముదిరాజ్ కలిశారు.. ఈతపై అవగాహన లేమితో ప్రతియేటా విద్యార్థులు, యువకులు, పెద్దలు, వయసు తారతమ్యం లేకుండా మృత్యువాత పడుతున్నారని, ముఖ్యంగా ఈతరం పిల్లలకు ఈతపై అవగాహన ఎంతో అవసరమని రవిందర్ ముదిరాజ్ అన్నారు.. ఈత అనేది ఒక సాధనగా గుర్తించి విద్యార్థి దశనుండి నేర్పించాలని, అందుకు ప్రత్యేకంగా ఆరు సబ్జెక్టుల్లో, ఈతను కూడా పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు.. ఈత తెలియక పోవడంతో ప్రతియేటా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో, 1000ను%శీ%డి, 1500, మంది యువకులు, విద్యార్తులు నీట మునిగి మృతి చెందుతున్నారని ఎంపి ఈటెల రాజేందర్‌కి విన్నవించారు.. దేశవ్యాప్తంగా 50 నుండి 60 వేల మంది, నీట మునిగి, చనిపోతున్నారని వ్యక్తం చేశారు.. కావున ఈత, వచ్చిన, వారికి 3వ తరగతి నుండి 10 తరగతి వరకు, సోషల్, సైన్‌లో అదనంగా 2 మార్కులు ఇవాలని తెలిపారు కేద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలతో, ఈతను ప్రస్తావనకు తీసుకురావాలని ఆయనను కోరారు.. 15,ఏడ్ల, నుండి, వైస్సార్, మొదలు, కెసిఆర్ వరకు, కూడా, వినతి పత్రాలు,ఇచ్చినట్లు తెలిపారు.. ఇప్పుడు తమరు ఎంపిగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్త, పర్యావరణ,ప్రేమికుడు, కోల రవీందర్ ముదిరాజ్ కోరారు.

# కుల మతాలకు అతీతంగా పండగలను నిర్వహించుకోవాలి

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్
- కూకట్ పల్లి ముస్లిం యూత్ ఆధ్వర్యంలో కేపీహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి రమేష్
- హిందూ ముస్లిం ఉత్సవాలు ఏకకాలంలో వచ్చినా ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో జరుపుకోవడం అభినందనీయం



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** దేశంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండగలను కుల మతాలకు అతీతంగా సోదర భావంతో నిర్వహించుకుంటారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మిలాద్ ఉన్ నబి సందర్భంగా కూకట్ పల్లి ముస్లిం యూత్ ఆధ్వర్యంలో కేపీహెచ్బి కాలనీ బస్టాండ్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం ఉత్సవాలు ఏకకాలంలో వచ్చినా ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో జరుపుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పండుగల నిర్వహణకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేస్తున్నారని గుర్తు చేశారు. నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, ఎల్ రాజా, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మగ్దూం, రంగస్వామి, లక్ష్మయ్య, ప్రసన్నకుమార్, అస్లాం, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, అయాజ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, జనసేన డివిజన్ అధ్యక్షులు కొల్లా శంకర్, టిడిపి డివిజన్ అధ్యక్షుడు షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయ

# పూర్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**వికారాబాద్ సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా ప్రతినిధి-** వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్ పట్టణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం వికారాబాద్ లోని వాణిజ్య పన్నుల శాఖ ముద్రణాలయంలో పనిచేసిన అనంతరం వారిని, రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలలో బదిలీ చేశారని వారు గుర్తు చేశారు. 30 సంవత్సరాల క్రితం తాము వికారాబాద్ లోని వాణిజ్య పన్నుల ముద్రణాలయ కార్యాలయంలో ఉద్యోగంలో చేరామని, ఇక్కడి వాతావరణంలో ఎంతో ప్రశాంతంగా మరియు ఉల్లాసంగా ఉద్యోగం చేసేవారమని, తమతో పాటు పనిచేసిన దాదాపు 30 మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, వారికి ప్రత్యేకంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. గత 30 సంవత్సరాల క్రితం అప్పటి కార్మిక మంత్రి పి. ఇంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్ హయాంలో ప్రారంభించిన వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయం మూసివేసారని, ఉద్యోగులను అదే శాఖలోని కార్యాలయాలకు రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ చేశారన్నారు. 26



వసంతాల తర్వాత దాదాపు 70 మంది ఉద్యోగులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం అందరికీ ఆనందదాయకమన్నారు. ప్రతి ఉద్యోగి ఒక్కరిని ఒకరు కలిసి అలింగణం చేసుకొని అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, రవీందర్ రెడ్డి, అశోక్, శివ నారాయణ, రవీందర్ రావు, నరసింహ రెడ్డి, శ్రీధర్, సుధీర్ బాబు, సాంబశివ రావు, సక్కుబాయి, సావిత్రి, గీత, పుష్ప, రత్న తదితరులు పాల్గొన్నారు.

## దివంగత కునా వెంకటేష్ గౌడ్ దశదిన కర్మలో డాక్టర్ కోట నీలిమా, ఇన్ఛార్జి హాజరు



**హైదరాబాదు, సెప్టెంబర్ 22: (నవభూమి ప్రతినిధి-** సనత్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రముఖ నాయకుడు దివంగత శ్రీ కునా వెంకటేష్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కోట నీలిమా, సనత్‌నగర్ ఇన్‌ఛార్జి పాల్గొని, శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ నీలిమా శ్రీ కునా వెంకటేష్ సేవలను స్మరించుకున్నారు, ఆయన సమాజానికి అందించిన అమూల్యమైన సేవలను ప్రశంసిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని, దివంగతుని ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంలో డాక్టర్ నీలిమా మాట్లాడుతూ, "శ్రీ కునా వెంకటేష్ వంటి నాయకులు సమాజంలో మార్పునకు దారి చూపించే ఆదర్శంగా నిలుస్తారు. ఆయన ఇచ్చిన విలువలు మరియు సేవలు చిరస్థాయిగా ఉంటాయి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విశాల్, మనోజ్, కృష్ణ, ఘౌస్, అభిషేక్, గుప్తా, పాండు గౌడ్.

## ఘనంగా ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహ్ అలేహివ సల్లాం జన్మదిన వేడుకలు

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న షేరీ సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బీ టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహ్ అలేహివ సల్లాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మగ్దుం, వారి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ధర్నా విజయవంతం చేయండి

**చొప్పదండి, సెప్టెంబర్ 22 (నవభూమి):** చొప్పదండి, ఆర్నకొండ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన బిజెపి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీటీసీ పోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. చొప్పదండి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపూర్తి చేయాలని అదే విధంగా ఆర్నకొండ లో నీరు , కరెంటు సౌకర్యం కల్పించి వాటిని లబ్దిదారులకు నివాసయోగ్యంగా చేయాలని విజ్ఞప్తి చేశారు

# చీర్యాలలో అక్రమార్కుల కనుసన్నల్లో కన్వెన్షన్ నిర్మాణాలు

- మంత్రుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలు కట్టడం ఎంతవరకు సమంజసం..?
- ఏకంగా హెచ్ఎండిఏ ఖజానాకు ఒక కోటి 39 లక్షల నిధులకు గండి..
- కీసర మండల పరిధిలోని ఒక రాజకీయ నాయకుడి కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు
- మున్సిపల్ అధికారులు, హెచ్ఎండిఏ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు...!?
- చేర్యాల గ్రామ కార్యదర్శి నోటీసులు ఇచ్చామంటూ చేయి దులుపుడు సబబేనా!?
- దమ్మాయిగూడ
- మున్సిపల్ కమిషనర్‌కు ఇంకా పూర్తి సమాచారం అందలేదా!?






**మేడ్చల్ జిల్లా, సెప్టెంబర్ 22, (నవభూమి న్యూస్ ):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలో యదేచ్ఛగా అనుమతులు లేకుండా బడా కన్వెన్షన్ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. ఇక అసలు వివరాల్లోకెళ్తే సర్వే నెంబరు 112 లో సుమారు ఎకరం నర లో అక్రమ కన్వెన్షన్ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ మునిసిపల్ అధికారులు, హెచ్ఎండిఏ అధికారులు అసలు పట్టించుకోవడంలేదని ఆరోపణలు సోషల్ మీడియాలో గుప్పు మంటున్నాయి. వాస్తవానికి ఈనెల మూడవ తేదీన దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో విలినమైన చీర్యాల గ్రామపంచాయతీ పూర్తిస్థాయిలో ఇంకా ఫైళ్ళు అందలేదని మున్సిపల్ కమిషనర్ చెబుతున్నప్పటికీ.. చీర్యాల పరిధిలో అక్రమంగా కన్వెన్షన్ నిర్మాణాలు చేపడుతున్న వారు మాత్రం మంత్రుల పేర్లు చెప్పుకుంటూ దాటవేస్తూ తమ పని తాము చేసుకుంటూ అక్రమ నిర్మాణాలు చేస్తున్న వైనం ఏకంగా హెచ్ఎండిఏ ఆదాయానికి గండి కొడుతున్నారు. మంత్రులు అయితేనేమి.. మండల పరిధిలోని ఒక రాజకీయ నాయకుడి అండతో ఇక్కడ అక్రమార్కులు ఇష్టా రీతిగా అక్రమ కన్వెన్షన్ నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ కమిషనర్ మాత్రం ఇంకా పూర్తిస్థాయి ఫైళ్ళు అందలేదని ఎందుకంటే దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఇంకా పూర్తిస్థాయి ఫైళ్ళు రాలేదని కాలయాపన చేయడం దేనికి సంకేతం అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలను కూలగొడుతున్న ఈ తరుణంలో మాకు హెచ్ఎండిఏ అనుమతులు ఉన్నాయంటూ బుఖాయిస్తున్న ఈ అక్రమ దారుల్ని కట్టడి చేయాల్సిన భాధ్యత ప్రస్తుతం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ పైనే ఉంటుందని మరిచిపోయారో ఏమో తెలియదు కానీ విలీనం పేరుతో ఇంకా ఫైల్ అందలేదని చెబుతుండడం తమ అసహనానికి నిదర్శనం అంటూ మండిపడుతున్నారు. అక్రమ కట్టడాలు చేపడుతూ మంత్రుల పేర్లు చెప్పడం విడ్డూరం. ఏకంగా తెలంగాణ మంత్రి సీతక్క, శ్రీధర్ బాబుల పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సందర్భంలో హెచ్ఎండిఏ పర్మిషన్లు ఉన్నాయంటూ బుకాయిస్తూ హెచ్ఎండిఏ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు ఈ అక్రమ కన్వెన్షన్ నిర్మాణదారులు.. ఇది ఇలాగే కొనసాగితే పది ఎకరాల వరకు కూడా అక్రమ కన్వెన్షన్ నిర్మాణాలు జరగక మానదు అంటూ ఏకంగా చేర్యాల గ్రామంలో ఇలా అక్రమ కట్టడాలను చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా సరే సంబంధిత అధికారులు గ్రామ కార్యదర్శి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి అక్రమ నిర్మాణదారులకు తగిన శిక్ష విధించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బాలగంగాధర్ తిలక్ చిత్రం పటానికి పాలాభిషేకం





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్22 (నవభూమి ప్రతినిధి)** భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్యతిథిగా పాల్గొని స్వతంత్ర అమరయోధులు బలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది భగవద్గీత జాగరణ ఫౌండేషన్ అధ్యక్షులు గుడ్ల జగదీశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 200 సంవత్సరాలుగా తిష్ట వేసుకొని కూర్చున్న బ్రిటీషు వారి కబంద హస్తాల నుండి దేశాన్ని కాపాడడానికి ప్రజలు ఇళ్లలో జరుపుకునే వినాయక పూజ గ్రామాలలో అందరు కలిసి వీధులలోకి వచ్చి ఒకే చోట ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టడానికి ఏభైకధృగణేష్ ఉత్సవాలను ప్రారంభించిన స్వతంత్ర సమర యోధులు బాల గంగాధర్ తిలక్ ఈరోజు కులాలకు అతీతంగా ప్రతి బస్తిలలో హిందువులలో కనీసం? చైతన్యం వచ్చింది అంటే తిలక్ గారే కారణం వారిని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ ల్లో వివిధ వినాయక మండపాలవద్ద వైభవం గా పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ల్లో ఆర్ఎస్ ఎస్ దుండిగల్ ఖండ కార్యవహా బి లక్ష్మారెడ్డి , శివ,నాగ శేషు,తిరుపతి రెడ్డి,సత్యాచారి,తలారి శ్రీశైలం, ప్రసాద్, బాలకృష్ణ, ఆంజనేయులు చారి తదితరులు పాల్గొన్నారు

# మోమిన్ పేట్ మండలాల్లో పర్యటించిన వడ్ల నందు

**మోమిన్ పేట్ సెప్టెంబర్ 22 నవభూమి ప్రతినిధి-** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్తో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తో కలిసి మా శారదా హాస్పిటల్ వారి "ఉచిత వైద్య శిబిరం" మరియు "సభ్యత్వ నమోదు"కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందుఅనంతరం మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, కేపీ రాజు, మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, బీజేవైఎం ఆర్టిఏ సభ్యుడు ఎల్ రఘునాథ్ రెడ్డి లక్ష్మణ్ మల్లేష్ యాదవ్, యువ నాయకులు శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22:( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిజాంపేట్ లోని శ్రీనివాస్ నగర్ నందు స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతి యేటా నిర్వహించే బతుకమ్మ వేడుకల పోస్టర్ ను ఈరోజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , నిజాంపేట్ కార్పొరేటర్ రాఘవేందర్ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పువ్వులలో అమ్మవారిని చూస్తూ మహిళలంతా ఒకదగ్గర చేరి ఐకమత్యంగా ఆటలాడుతూ అమ్మవారిని కొలుస్తూ ఆడిపాడే వేడుక బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ అధ్యక్షురాలు కొడారి రమాదేవి, ఉమాదేవి, శివకుమారి, గీత, పల్లవి, రమాదేవి, మంజుల, యశస్విని, రాజేశ్వరి, చందు, లక్ష్మి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ ఉమెన్స్ షాపును ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లో, లో కిడ్స్ ఉమెన్స్ షాపును మల్కాజ్గిరి ఎంప ఈటెల రాజేంద్ర ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో 132 డివిజన్ కార్పొరేటర్ భరత్ సింహారెడ్డి వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి , భగవాన్ రెడ్డి రాకేష్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 22, నవభూమి ప్రతినిధి–** కేంద్ర ప్రభుత్వ పథకం స్ఫూర్తి స్కీమ్ ద్వారామంజూరైన పెంబర్తి మెటల్ వేర్ క్లస్టర్ కేంద్రం ద్వారా హస్తకళకారులు తయారు చేసిన ఉత్పత్తులు కొరకు " ఉత్పత్తుల విక్రయ కేంద్రం" ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సాంస్కృతిక దుర్భర పరిస్థితుల్లో ఉన్న హస్తకళలని కాపాడుకోవాలని మారుతున్న కాలానికి అధునాతన పరికరాలు, మార్కెటింగ్ హస్తకళల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున వీటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పెంబర్తి లో నెలకొల్పిన క్లస్టర్ తమ వంతు బాధ్యతగా ప్రదాన ప్రాంతాల్లో ఉన్న హస్తకళా కేంద్రంలో వీరి ఉత్పత్తుల కొరకు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చిన్న సూక్ష్మ మధ్య తరగతుల పరిశ్రమల కేంద్రం డైరక్టర్ జనరల్ శ్రీమతి డా. గ్లోరి స్వరూప మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కల్గిన పెంబర్తి మెటల్ వేర్ ఉత్పత్తులను పూర్వకాలం నుండి చేతివృత్తులపైన ఆధారపడుతూ అద్భుతమైన కళాకృతులు తయారీకి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పని చేసే యంత్రాల ద్వారా కళాకారుల శ్రమను తగ్గిస్తూ ఉత్పతులు పెంచాలని దృక్పథంతో ఈ క్లస్టర్ ను స్థాపించని, ఇక్కడి తయారు చేసిన ఉత్పత్తులను తయారీ కేంద్రం వద్దేనే కళాకార్ల ఉత్పత్తులను అమ్ముకునే వెసులుబాటును ఈ విక్రయ కేంద్రం ద్వారా కపించనున్నమని తెలియచేశారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మహిపై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్టు

**కూకట్‌పల్లి , సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళను హత్యచారం చేసిన ఓ వ్యక్తిని కూకట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే..ఈ నెల 18న హైదరాబాద్ నుండి సామర్లకోటకు వెళ్ళడానికి బాధితురాలు మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్సును బుక్ చేసుకున్నారు. కూకట్‌పల్లి లోని వై జంక్షన్ నందు అదే రోజు రాత్రి 10:40 గంటల సమయంలో మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్సు (ఎపి 07 టీటీ 6633) బస్సు ఎక్కింది. అదే బస్సులో హెల్పర్‌గా ఉండే రెడ్డి సాయి కుమార్ ఆమె ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళపై కన్నేశాడు. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం వేసుకొని ఆమెతో పరిచయం చేసుకున్నాడు. తరువాత కొద్ది సేపటికి ఆమెకు బస్సులో బుక్ అయిన సీటు వద్ద ఆమెకు ఇబ్బందిగా ఉన్నదని ఆమెకు మాయ మాటలను చెప్పి ఆమెను బస్సులో వెనక వైపు ఖాళీగా ఉన్న సీట్ లోకి పంపించినాడు. తరువాత కొద్ది సేపటికి ఆమెకు వాటర్ బాటిల్‌ను తీసుకొని వెళ్ళి ఇచ్చి ఆమె నోరు మూసి ఆమెను బలవంతంగా అత్యాచారం చేశాడు. ఎవరికి చెప్పవద్దని బెదిరించి, మళ్ళీ కొద్ది సేపటి తరువాత ఆమెను 2వ సారి లైంగిక దాడికి పాల్పడ్డాడు. సామర్ల కోటలో బస్సు దిగిన అనంతరం ఈ విషయాన్ని ఆమె యజమాని అనిల్ రెడ్డికి ఫోన్ చేసి చెప్పింది. వెంటనే యజమాని ఆమెను హైదరాబాద్ కు పిలిపించుకొని, ఆమె ద్వారా ఈ నెల 21న చౌటుప్పల్ పియస్‌లోఫిర్యాదు చేయగా అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొన్నారు. అట్టి కేసును కూకట్ పల్లి పియస్ కు పంపించారు. జీరో ఎఫ్ఐఆర్ పై కూకట్ పల్లి పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి నిందితుడు రెడ్డి సాయి కుమార్ ను అదుపు లోకి తీసుకోన్నారు.

## విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా హెూమంలో పాల్గొన్న శ్రీరాములు అందెల





**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి ని పురస్కరించుకొని ఆదివారం రోజు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహా హెూమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీరాములు ని ఘనంగా సత్కరించారు అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని, దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారన్నారు, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. కావున కులాలకు అతీతంగా హిందువులందరూ విశ్వకర్మ తత్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని పులిపినిచ్చారు ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , విశ్వకర్మ సంఘం సభ్యులు కుమార స్వామి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు

## ప్రధాని జన్మదినం సందర్భంగా మేకవనంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

■ మా శారదా హాస్పిటల్ సిబ్బందితో గ్రామస్తులకు వైద్య సేవలు

**వికారాబాద్ సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా ప్రతినిధి–** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని "సేవా మహా యజ్ఞం" కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో మా శారద హాస్పిటల్ ఎన్నెపల్లి వికారాబాద్ వారి సహకారంతో మోమిన్ పేట్ మండలంలోని మేక వనంపల్లి గ్రామంలోని ఆదివారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, కాళ్ల నొప్పులు, కడుపునొప్పి, దగ్గు, గ్యాస్ ప్రాబ్లమ్స్, వామథింగ్స్ మరియు ఇతర సమస్యలకి ఉచితంగా చూడడం జరిగింది, మరియు సెలెన్స్ పెట్టడం జరిగింది మరియు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. 50 మందికి పైగా రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రాథోడ్ వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కోకట్ మాధవ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు బిజెపి సీనియర్ నాయకుడు కె.పి రాజు వికారాబాద్ జిల్లా బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిమోమిన్ పేట మండల లక్ష్మారెడ్డి చేవెళ్ల పార్నమెంట్ కన్వీనర్ వెల్చాల్ రమేష్ మండల యువమోర్చా అధ్యక్షులు ఆశీరెడ్డి , నితీష్ రెడ్డి , కే శ్రీనివాస్ మహేష్ కిరణ్ ప్రవీణ్ సాయి కృష్ణ సంతోష్ రెడ్డి బీజేవైఎం ఆర్టిఏ సభ్యుడు రఘునాథ్ రెడ్డి అభిలాష్ అజయ్ గౌడ్ మహేష్ గౌడ్ రాజు యాదవ్ , మోహన్ సంతోష్ ,కే శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నిమ్స్‌లో ఈనెల 22 నుంచి ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు!!



**హైదరాబాద్, సెప్టెంబర్ 22, నవభూమి ప్రతినిధి-** గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి వైద్యులు శుభవార్త చెప్పారు. ఈ మధ్యకాలంలో చాలా మంది గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అయితే, అందులో కొందరికి వైద్యం చేయించుకునే స్థోమత ఉంటుంది. మరికొందరికి ఉండకపోవచ్చు. అటువంటి రోగులు కేవలం మందుల మీద కాలం వెల్లదీస్తుంటారు. అటువంటి వారిని దృష్టిలో ఉంచుకుని ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేయడానికి నిమ్స్ వైద్యులు ముందుకువచ్చారు. నగరంలోని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో ఈ నెల 22 నుండి 28 వరకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు యూకే వైద్యుల బృందం ప్రకటించింది. ప్రతిఏడాది విదేశాలకు చెందిన కొందరు వైద్యులు ఇలా ఉచితంగా వైద్యం, శస్త్రచికిత్సలు చేసేందుకు ముందుకు వస్తుంటారు. ఈ క్రమంలోనే గుండెకు రంధ్రం, ఇతర హార్ట్ సమస్యలతో బాధపడుతున్న వాళ్లకు వైద్య సేవలు అందించనున్నట్లు నిమ్స్ మేనేజ్మెంట్ ప్రకటించింది. వివరాలకు నిమ్స్‌లోని కార్డియో థొరాసిక్ వైద్యులను సంప్రదించాలని నిమ్స్ సంచాలకులు బీరప్ప వెల్లడించారు.

# టైగర్స్ కుంగ్-ఫ్ కరాటి జిల్లా స్థాయి పోటీలు





**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:**ఆదివారం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో టైగర్స్ కుంగ్-ఫ్ జిల్లా స్థాయి బెల్ట్ గ్రేడింగ్ ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 70 మంది విద్యార్థులకు పైగా పాల్గొని బెల్ట్ లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన గ్రౌండ్ మాస్టర్ కె.శివకోటి, అకాడమీ రాష్ట్ర సెక్రటరీ ఎం.శ్రీనివాస్ లు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులకు చదువు తో పాటు యుద్ధ కల కుంగ్-ఫ్ మార్షల్ ఆర్ట్స్ వంటి ఎంతో గానో ఉపయోగపడుతుందని,కుంగ్-ఫ్ నేర్చుకోవడం వల్ల మంచి ఆరోగ్యం ఆత్మ రక్షణ క్రమశిక్షణ శరీర దృఢత్వం మంచి మేధస్సు గుండె ధైర్యం మన పైన ఎవరైనా దాడి చేసినప్పుడు మనకు మనం రక్షించుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కె. వంశీ,కోచ్ మునుకుంట్ల శివ గౌడ్, ఎస్. విజయ్, కె. బాలాజీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేమండ్ షోరూం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి






**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** హస్తినాపురం చౌరస్తా ఓంకార్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రేమాండ్ షో రూంమ్ ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు రంగరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి ఆదివారం రోజు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా చల్ల నరసింహా రెడ్డి మాట్లాడుతూ నేడు యువత ఇతరుల మీద ఆధారపడకుండా వారు స్వయం ఉపాధి కోసం పదిమందికి ఉపయోగపడే విధంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది ఈ షోరూమ్ వివిధ రకాల కళ నైపుణ్యాలతో రేమాండ్,లెనిన్,రామ్ రాజ్, అరవింద్ బట్టను ఒకే ధరతో నాణ్యమైన బట్టను ఇవ్వడం జరుగుతుంది గుర్తింపు పొందిన సంస్థ రెమాండ్ షో రూమ్ ప్రతి వ్యక్తికి నమ్మకమైన షోరూమని తెలిపారు ఈ షోరూమ్అ న్ని విధాలుగా సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి ప్రజలా వద్దకు వెళ్తున్నారు ఇప్పుడున్న యువత కూడా అభివృద్ధి ఆశయాలకు తోడ్పడాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిరాందాస్ క్రిష్ణ దేవరకొండ మాజీ మార్కెట్ చైర్మన్, పర్వతం శ్రీనివాస్ చారి షో రూమ్ యాజమాన్యం తదితరులు పాల్గొనడం జరిగింది

# డబుల్ బెడ్ రూమ్ఇళ్లలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు వినతి పత్రం





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22:( నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్" ఇళ్ల లబ్ధిదారులు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక వసతుల కల్పనను కృషిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ పొందిన లబ్ధిదారులు కొందరు ఇప్పటికే వారి కేటాయించిన ఫ్లాట్లలో నివసిస్తున్నారని వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీ వాసులు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** మాధవి నగర్ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మాధవి నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డుల ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చాలని, వీధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ ని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే మాధవి నగర్ కాలనీ లో పర్యటిస్తానని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాధవి నగర్ కాలనీ వాసులు మధుసూదన్ రెడ్డి, రఘు కుమార్, చిన్న రెడ్డి, కార్తిక్, అనిల్ కుమార్, రాంమోహన్ రావు, మురళి, ఆంజనేయులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్‌లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వం







**కుత్బుల్లాపూర్ ,సెప్టెంబర్ 22 (నవభూమి ప్రతినిధి)** సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా దుందిగల్ మున్సిపాలిటీ తండ 2 లో ఇంటింటికీ తిరిగి సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది ఈ కార్యకరమానికి జిల్లా కన్వనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి  వచ్చి  యువతకు సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది మరియు మున్సిపాలిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేష్ వెంకటేష్ నాయక్ విజయ్ నాయక్ శ్రీను నాయక్ భాస్కర్ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో గణనాథుని పూజలకు హాజరైన బండి రమేష్ గొట్టేముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి గ్రామంలో గల రామాలయం యూత్ అసోసియేషన్, కూకట్ పల్లి కుమ్మరి బస్తీలోని గజానంద్ యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.వేలాది మంది నృత్యాల మధ్య ఘనంగా గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలి

■ **బీజేపీ సీనియర్ నాయకుడు రాధాకృష్ణ యాదవ్**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 22:** ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సభ్యత్వ నమోదును భారీ సంఖ్యలో జరిపించాలని బిజెపి సీనియర్ నాయకుడు గంగల రాధాకృష్ణ యాదవ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ టెంపుల్ పార్కులో సభ్యత్వ నమోదు సహ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గంగల రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వం, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదు చేయించాలని చెప్పారు. ఇంటింటికి వెళ్లి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బిజెపి నాయకులు సూర్ణ శ్రీశైలం కురుమ, రంజిత్ కుమార్, మహేష్ రవ్వ, సత్యనారాయణ, అల్లాడి ప్రవీణ్, ముఖేష్, వంశీ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ

■ **ఎమ్మెల్యే గాంధీకి శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కారం**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 21:** ప్రజా పద్దుల సంఘం చైర్మన్ గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు వెలువ కొనసాగుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వివేకానంద నగర్ కాలనీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ గాంధీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ చాంద్ పాషా పిఏసి చైర్మన్ గాంధీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు రామిరెడ్డి తదితరులు ఉన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాకు చెందిన నాయకులు స్వామి నాయక్, రెడ్యా నాయక్, సీతారామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, హర్విందర్ యాదవ్, తదితరులు ఎమ్మెల్యే గాంధీకి శాలువా కప్పి సత్కరించారు.

# ఘనంగా గణేశుని నిమజ్జనం

■ **అత్యంత వైభవంగా నిర్వహించిన టెంపుల్ బస్ స్టాప్ కెపిహెచ్‌బి కల్చరర్ అసోసియేషన్**





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** కేపీహెచ్ బీ కాలనీ టెంపుల్ బస్టాప్ లో కేపీహెచ్ బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 15 రోజులపాటు గణనాధునికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి  వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో గణనాథుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా  నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజు అనేక రకాల కళా బృందాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. ప్రతిరోజు వందలాదిమంది వీక్షకులు, భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. పార్టీల కతీతంగా షేరీ సతీష్ రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుని నవరాత్రి ఉత్సవాల సందడి శనివారం నిమజ్జన కార్యక్రమంతో ముగిసినది. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, కూకట్ పల్లిలో అన్ని గణేష్ మండపాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసినట్టు సతీష్ రెడ్డి తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు కేటీఆర్‌తో విలేకరుల సమావేశం






**హైదరాబాద్, సెప్టెంబర్ 22, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి, ఎమ్మెల్యే కే.టీ.రామారావు తెలంగాణ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్,దుర్గం చిన్నయ్య, హరిప్రియ హరిసింగ్ నాయక్,దివ్యాంగుల ఆర్థిక సహకార సంస్థ మాజీ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి,పార్టీ నాయకుడు నడిపల్లి విజిత్ రావు తదితరులతో కలిసి హాజరయ్యారు.

# కూకట్‌పల్లిలో నల్ల చెరువు అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పాదం

### పోలీసుల భారీ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలు కూల్చివేత

### నిర్మాణాల కూల్చివేతకు గడువు కావాలని బాధితుల రోదన

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లిలో నల్లచెరువు లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ఈ క్రమంలో కూకట్‌పల్లిలో నల్ల చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను పోలీసుల భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు జరిగాయి. నల్లచెరువు విస్తీర్ణం 27 ఎకరాలు ఉండగా..14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్టు అధికారులు సర్వే చేసి గుర్తించారు. ఇందులో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో 7 ఎకరాలు ఆక్రమణకు గురైంది. బఫర్‌జోన్‌లోని 4 ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టుమెంట్లు నిర్మించారు. ఎఫ్‌టీఎల్‌లోని 3 ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయని గుర్తించారు. నివాసం ఉన్న భవనాలను మినహాయించి చెరువు ఆక్రమించి నిర్మించిన 16 షెడ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఆదివారం తెల్లవారుజామునే హైడ్రా అధికారులు, పోలీసులు కూకట్‌పల్లి నల్లచెరువు వద్దకు చేరుకున్నారు. చెరువు పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేశారు. కొంతమంది బాధితులు తమ నిర్మాణాలను కూల్చివేసేందుకు గడువు కావాలని అధికారులను కోరగా వారు నిరాకరించారు. విలువైన సామానును తీసివేసేందుకు సమయం పడుతుందని, వారు రోదనాలతో విలపిస్తూ అధికారులను వేడుకున్నారు. ఇప్పటికే నోటీసులు అందజేశామని బాధితులకు స్పష్టం చేశారు. కూల్చివేతలకు అడ్డు రావద్దని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. హైడ్రా అధికారులు చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు ఎవరు అడ్డు రాకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.








## శ్రీ మహా గాయత్రి కాలనీ

# నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక





**హయత్ నగర్–నవభూమి ప్రతినిధి:** మహా గాయత్రి కాలనీలో ఆదివారంజనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ మీటింగ్‌లో నూతన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది, కాలనీవాసులందరూ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు– . రంగారెడ్డి అధ్యక్షులు– దేవ్ సింగ్ ప్రధాన కార్యదర్శి– మాలిగ లింగం కురుమ కోశాధికారి– మధు ఉపాధ్యక్షులులి– సప్పిడి చుక్కా రెడ్డి ఉపాధ్యక్షులు– భగవంతు గౌడ్ జాయింట్ సెక్రెటరీ– సోమయాచారి జాయింట్ సెక్రెటరీలి– చిన్నకోటయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ– వంగూరు శ్రీనివాస్ యాదవ్ సలహాదారులు– నారాయణ సలహాదారులు– రఘునాథ్ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నాగేశ్వర్ నీరుడు రమేష్, కూకుడాల వెంకటేష్ వేణుగోపాల్ రెడ్డి మహిళ ముఖ్య కార్యదర్శి బి సుజాత ఆర్ రేష్మ ఎం శ్రీదేవి వీరిని కాలనీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఏర్పడిన కమిటీ వారు మాట్లాడుతూ కాలనీలో ఉండే సమస్యల మీద ముఖ్యమైన పండుగలు అనగా వినాయక చవితి బతుకమ్మ పండుగలకు మా కమిటీ పనిచేస్తుంది కాలనీకి ప్రభుత్వం నుంచి రావలసిన నిధుల గురించి కార్పొరేటర్ దృష్టికి తీసుకుపోవడానికి కాలనీలో జరిగే ప్రతి సమస్య మీద మేము మంచి స్పందనతో పనిచేస్తామని తెలియజేశారు

# మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరం

- నిత్యం వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలి
- ఉచిత వైద్య శిబిరంలో వైద్య నిపుణుల సలహాలు



**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 22:** ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పలువురు వైద్య నిపుణులు సూచించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ పార్కులోని హెల్త్ కేర్ సెంటర్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఒమేగా హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి, దంత, మధుమేహం, ఈసీజీ, 2డీ ఎకోతో పాటు మహిళలకు ప్యాప్సిమియర్, మోమోగ్రఫి లాంటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నిహాలా షరీన్, ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయితేజ, దంత వైద్య నిపుణులు డాక్టర్ అనూష, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్ రెడ్డి వైద్య సేవలు అందించారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, వాకింగ్, యోగ, ధ్యానం చేయాలని అన్నారు. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ పండ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణ ధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీతారామయ్య, సుమన్ రెడ్డి, మంగపతి, సురేష్, శేఖర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, మల్లేశ్వరి, నూతక్కి పూర్ణచంద్రరావు, ఆసుపత్రి ప్రతినిధులు అనురాగ్, వెంకటేష్, కౌండిన్యశ్రీ, నండూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాలి

- అఖిలపక్ష సమావేశంలో బీసీ నాయకులు
- అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, మధుసూదనాచారి



**కూకట్‌పల్లి , సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఖైరతాబాద్ అశోక్ హోటల్లో అఖిలపక్ష కులసంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్సీలు మధుసూదనా చారి, తీన్మార్ మల్లన్న లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. విద్యా ఉద్యోగ రిజర్వేషన్ లను జనాభా ప్రకారం పెంచి, కులగణన జరపాలన్నారు. ఇతర బి.సి డిమాండ్లను పూర్తి చేయాలని, బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తేనే విజయం సాధ్యమన్నారు. మన ఓటు మనకే వేసుకొని రాజ్యాధికారాన్ని సాధించుకునే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చివరి ఓసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, 2028 లో బీసీ ముఖ్యమంత్రి అవుతారని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ వికాస సమితి, బీసీ జర్నలిస్టు ఫోరం తెల్ల హరికృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ వికాస్ సమితి, రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, ఉదయ్, నిఖిల్ పటేల్, రమాదేవి, కరుణశ్రీ, కోటేశ్వరి, బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘ నాయకురాలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా నిరుద్యోగ కళాకారులకు కళాభివందనాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22, నవభూమి ప్రతినిధి-** హనుమకొండ జిల్లా నిరుద్యోగ కళాకారులకు కళాభివందనాలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ హన్మకొండ, వరంగల్ జిల్లా వాళ్ళు కలిసి 4 రోజులపాటు విరాళాలు సేకరించడం జరిగింది . అందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ని కలవగా హన్మకొండ, వరంగల్ జిల్లా నిరుద్యోగ కళాకారులకు ఇండ్లు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కావునా మనం ఖమ్మం వరద బాదితులకు ఇంకా అండగా ఉండడానికి సోమవారం ఉదయం 9 గంటలకు కాజీపేట నుండి విరాళాల సేకరణ ప్రారంభం అవుతుంది కావునా హన్మకొండ, వరంగల్ జిల్లా కళాకారులు ఉద్యోగాల లిస్టులో పేరు ఉన్న ప్రతి నిరుద్యోగ కళాకారులు అందరూ తప్పనిసరిగా వారి డ్రెస్ కోడ్ తో,డప్పులతో వచ్చి ఖమ్మం వరద బాధితులకు సహాయార్థంగా మీరు భాగస్వాములు కాగలరని ఉద్యోమ నిరుద్యోగ కళాకారిణి మట్టెడ కవిత (హన్మకొండ జిల్లా) కోరారు.















## అన్ని వర్గాలకు సేవలను అందించేందుకు

# రాందేవ్ రావు హాస్పిటల్ ముందుండాలి

- కూకట్‌పల్లి ఏసీపీ కాపుగంటి శ్రీనివాస్ రావు
- రాందేవ్ హాస్పటల్‌లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
- వైద్య పరీక్షలకు హాజరైన వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ సిబ్బంది
- రాందేవ్ యాజమాన్యం సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22, (నవభూమి ప్రతినిధి) :** సమాజంలోని అన్ని వర్గాలకు తమ సేవలను అందించడంలో రాందేవ్ రావు హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుండాలని కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లిలోని రామ్ దేవరావ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో బాలానగర్ డివిజన్ లోని ఎనిమిది పోలీసు స్టేషన్లలో గల పోలీసు సిబ్బందికి యాన్యువల్ హెల్త్ చెకప్ చేశారు. ఈ కార్యక్రమాన్ని కూకట్ పల్లి ఏసీపీ కాపుగంటి శ్రీనివాస్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రాందేవరావ్ హాస్పటల్ వైద్య బృందానికి, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ని శాలువాలతో, పుష్ప గుచ్చాలతో శ్రీనివాసరావు సన్మానించారు. డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజం యొక్క భద్రతకై పోలీసు శాఖ వారు అహర్నిశలు శ్రమిస్తారని, అటువంటి పోలీసు శాఖ వారి ఆరోగ్య భద్రత కోసమై ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ కరోనా సమయంలో పోలీసు శాఖ ఈ సమాజానికి చేసిన సేవలు మరవలేనివని గుర్తు చేశారు. సమాజంలోని ఏ పౌరునికి ఎటువంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ మాత్రమేనని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ అంతిమ ధ్యేయంగా పనిచేస్తారని.. అటువంటి పోలీసు శాఖ కు ఈ రోజున ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయం అని పేర్కొన్నారు.

ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు ఇచ్చినందుకు కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు కీ, బాలానగర్ ఏసిపి హనుమంతరావు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏసీపీ హనుమంతరావు మాట్లడుతూ సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందజేస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ ను కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలనగర్, కూకట్ పల్లి, కె.పి.హెచ్.బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ మొదలుకొని కానిస్టేబుల్స్ వరకు ఉన్న అన్ని విభాగాల వారికి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటువంటి మెగా వైద్య శిబిరం రాందేవ్ రావ్ హాస్పిటల్లో నిర్వహించడానికి అవకాశం కల్పించడం ఆనందాన్ని కలుగజేసే విషయమని హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి లు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కె. ముత్తు, కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, అల్లాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కే. క్రాంతి కుమార్, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, బాలానగర్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ కుమార్, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రాందేవ్ రావ్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ డ్యూటీ డాక్టర్స్ నర్సులు, అడ్మిన్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.









